## సింగిల్ పేజీ కథలు

# లక్కీఛాన్స్

“లక్కీఛాన్స్! అదృష్టం వెతుక్కుంటూ మీముందు వచ్చి వాలిందండీ. ఒక్క కూపన్ కేవలం ఇరవై రూపాయిలే. ఒక్క కూపన్ కొన్నారంటే పదివేల రూపాయల విలువచేసే కలర్‌టీవీ మీ స్వంతం కావచ్చు. అంతేకాదండోయ్ నాలుగు వేల రూపాయల ఖరీదు చేసే సీడీ ప్లేయర్ కూడా పూర్తిగా ఉచితం. ఇలాంటి లక్కీఛాన్స్ మరలా రాదండి. అయినా ఈ కాలంలో ఇరవై రూపాయలకేమొస్తుందండీ. అదృష్టదేవత మీ తలుపుతడుతూ ఉంటే ఇంకా ఆలోచిస్తారేం సార్! అందుకోండి” తన వాగ్ధాటితో ఎదుటివారిని ముగ్ధుల్ని చేసి లక్కీకూపన్‌లు అంటగడుతున్నాడు టోపీశ్వరరావు.

టోపీశ్వరరావు అసలు పేరు టోకు పిచ్చేశ్వరరావు. అతని పూర్వీకులు టోకు వ్యాపారం చేసేవారట. అందుకే ‘టోకు’ అనేది వారి ఇంటిపేరుగా నిలిచిపోయింది.

ఇంట్లో వాళ్లంతా ప్రేమతో ‘ఒరేయ్ పిచ్చీ!’ అని పిలుస్తుంటే నిజంగా పిచ్చెత్తినట్లుండేది. పేరు మార్చండని ఏడ్చేవాడు పిచ్చేశ్వరరావు.

“అలా మాట్లాడకూడదురా. అది సాక్షాత్తూ మీ తాతగారి పేరు. ఇలాగైనా నీలోనే మీ తాతగారిని చూసుకుంటున్నాను” ముసిముసినవ్వులతో ముద్దుపెట్టుకుంది బామ్మ.

ఇష్టం లేకపోయినా అదే పేరుతోనే మిగిలిపోయాడు పిచ్చేశ్వరరావు.

“పిచ్చిమారాజా!” అని తరగతిలో పిల్లలు ఆటపట్టించేవారు. తనకాపేరు పెట్టిన తల్లిదండ్రులను, పేరు మార్చుకుంటానన్నా వినకుండా మొండికేసిన బామ్మను తనివితీరా తిట్టుకునేవాడు.

పేరుకు మాత్రం పిచ్చేశ్వరరావు. కాని చాలా తెలివైనవాడు. తరగతి పిల్లలన ఏదోవిధంగా మోసం చేసేవాడు. బంధువులు వచ్చిననాడు తెచ్చిన తినుబండారాలు కూడా క్లాసులో పిల్లలకు అమ్మేవాడు. మాటలగారడితో పెద్దలను కూడా బోల్తాకొట్టించేవాడు.

‘ఎలాగైతేనేం పిచ్చేశ్వరరావు బ్రతకనేర్చినవాడు అయ్యాడు’ అనేవారు టీచర్లు.

పిచ్చేశ్వరరావు తన పేరును ఎలా వదిలించుకోవాలా అని సతమతమయ్యేవాడు. ఎవరికైనా ఉత్తరాలు రాసినా మరెక్కడైనా తన పేరు రాయాల్సిన్నా టోకు పిచ్చేశ్వరరావు పేరును కుదించి సంక్షిప్తంగా ‘టోపి.ఈశ్వరరావు’ అని తెలుగులోనే రాసేవాడు. పేరంతటిని కలిపి ‘టోపీశ్వరరావు’ అనేవారు మిత్రులు నవ్వుకుంటూ. పిచ్చేశ్వరరావు పేరుకంటే ఇదే బాగుందని తృప్తిపడ్డాడు. అలా ‘టోకు పిచ్చేశ్వరరావు’ ఇలా ‘టోపీశ్వరరావు’ అయ్యాడన్నమాట.



చేసేది గుమస్తా ఉద్యోగమైనా రకరకాల పేర్లతో వ్యాపారాలు చేసేవాడు టోపీశ్వరరావు. తోటి ఉద్యోగులతో పాటు మరికొందరిని కలుపుకుని చీటీలు నడిపేవాడు. ఏమాత్రం అనుమానం రాకుండా కొత్తవాళ్లనెత్తిన టోపీ పెట్టేవాడు. కాని తెలిసినవారిని మాత్రం మోసం చేసేవాడు కాదు.

ఇటీవల కొత్త లాటరీ స్కీం ప్రారంభించాడు. కలర్ టీవీతో పాటూ, సీడీ ప్లేయర్ కూడా కొన్నాడు. లాటరీ కూపన్‌లు అచ్చువేయించాడు.

“కేవలం ఇరవై రూపాయలకే లక్కీ కూపన్ పొందండి. లాటరీలో గెలుపొంది పదివేలరూపాయలు విలువచేసే కలర్‌టీవీ తోపాటు నాలుగువేల రూపాయల విలువ చేసే సీడీ ప్లేయర్‌ను మీ స్వంతం చేసుకోండి. కూపన్‌లు పూర్తయిన వెంటనే పెద్దల సమక్షంలో లాటరీ తీయబడును. త్వరపడండి” ఇదీ కూపన్‌లో ముద్రించిన విషయ సారాంశం.

చుట్టుప్రక్కల ఊర్లన్నీ తిరిగాడు. ఆఫీసులు, స్కూళ్ళు, ఆసుపత్రులు ఇలా ఒకటేమిటి అన్ని చోట్ల తిరిగి అందరికీ కూపన్‌లు అంటగట్టాడు. ఏమాత్రం పరిచయంలేని వారెందరో టోపీశ్వరరావు మాటల టోపీలో పడి కూపన్‌లు తీసుకున్నారు.

లాటరీ స్కీం మొదలుపెట్టి ఏడాది గడిచింది. “కొద్ది కూపన్‌లు మాత్రమే మిగిలాయి. రెండుమూడురోజులలోనే లాటరీ తీస్తాను. అదృష్టం మిమ్మల్నే వరించవచ్చు” ఇలా మాటలు చెబుతూనే వున్నాడు. కొత్త కూపన్లు అచ్చువేయిస్తున్నాడు, అమ్ముతున్నాడు.

ఇక్కడొక గారడీ చేశాడు టోపీశ్వరరావు. మొదట వెయ్యి కూపన్లు మాత్రమే అచ్చువేయించాడు. ప్రతి కూపన్‌పై వరుస నెంబర్లుండేవి. వెయ్యి కూపన్లు అమ్మేశాక మరల రెండోసారి వెయ్యి కూపన్లు ప్రింట్ చేయించాడు. వాటిపైన మరల ఒకటినుంచి వరుస నెంబర్లున్నాయి. ఇలా వెయ్యి కూపన్లు పూర్తికాగానే మరలా ఒకటినుండి మొదలుపెట్టి నెంబర్లు ఇస్తూ కొత్త కూపన్లు ప్రింట్ చేయించడం ప్రారంభించాడు.

“వెయ్యి పూర్తికాగానే లాటరీ తీయడమే. దగ్గరికొచ్చేశాం”

ఇలా ఊరిస్తూ తనకు ఓపిక ఉన్నంతవరకూ తిరిగి కూపన్లు అమ్ముకున్నాడు టోపీశ్వరరావు.

ఇక కూపన్లు అమ్మడం చాలించాడు. వెంటనే ఇంట్లో టీవీ, దానితోపాటు సీడీ ప్లేయర్ కూడా

అమ్మేశాడు. మరో కొత్త స్కీం మొదలుపె ్టాడు. ఇంతచేసినా తానుంటున్న ఊరిలో వ ాత్రం కూపన్లు ఎవరికీ అమ్మలేదు టోపీశ్వరరావు.

''ఏమయ్యా టోపీశ్వరరావు. లక్కీ ఛాన్స్ అంటూ అదేదో లాటరీ కూపన్ ఇచ్చావు ఏమ య్యిందేమిటి?'' కూపన్‌లు కొన్నామని ి ర్తున్న వారెవరైనా అడిగేవారు.

''అయ్యో! ఎప్పుడో లాటరీ తీశాం క ండీ. చిలకలపాడులో సుందరయ్యకు తగిలింద కదా. ఈ సంగతి తెలుపుతూ మీకు కార్డు ాడా రాశానే'' అడిగి వారందరికీ ఇలానే చెప్పేవాడు టోపీరావు.

చిలకలపాడు ఎక్కడుందో ఆ సుందరయ్య ఎవరో ఇంతవర ా ఎవరికీ తెలియదు. ఏ లాటరీ తీయకుండానే 14వేల రూపాయల విలువ చేసే వస్తువులు ఆశ ాపి, లక్షరూపాయల వరకూ సొమ్ముచేసుకున్న డు.

టోపీశ్వరరా ు అందంగా అందరికీ టోపీ తగి లించాడని ఎవరికీ అనుమానం రాలేదు. లక్కీ-ఛాన్స్ అంటే ఆశపడ్డార కాని అది టోపీశ్వరరావుకే లక్కీ-ఛాన్స్ అని ఎవరూ అర్థం చేసుకోలేకపోయారు.

టోపీశ్వరరావులాంటివారు ముఖమల్ టోపీ తమకు తగిలిస్తున్నా తెలుసుకోకుండా ఆశకు పోయి మోసపోతున్న ప్రజలున్నంత కాలం వారి మోసాలు మూడు పువ్వులు ఆరుకాయలుగా వర్ధిల్లుతూనే ఉంటాయి.

**-టి.రామాంజనేయులు**
**(హొలహర్వి)**

# ట్రీట్‌మెంట్

''ఒకదోసె''

''మసాలానా? ప్లెయినా?''

''మసాలా దోసే''

''స్పెషల్ మసాలానా? సాధారణ మసాలానా?''

''స్పెషల్''

''వెన్నకావాలా? అక్కర్లేదా?''

''వెన్నకావాలి''

బేరర్ ఘుమఘుమలాడే స్పెషల్ మసాల దోసె వెన్నతో సహా తెచ్చి నాముందు టేబుల్ పైన వయ్యారంగా కూచోబెట్టాడు. దానిమీద ద ిచేసి మడతలమధ్య దాక్కున్న మసాలాని వె ితీసి హాయిగా ఆరగిస్తున్నాను. ఆ అద్భుత రసా ్వదన పూర్తికానే లేదు. మళ్లీ దాపురించాడా బేరర్ టేబుల్ ముందు.

''కాఫీ తాగుతారా? టీ తాగుతారా?''

''పాలు పట్రా''

''గేదెపాలా? ఆవు పాలు కావాలా?''

''ఆవుపాలు చాలు''

''స్పెషల్‌మిల్కా? ఆర్డినరీ మిల్కా?''

''స్పెషల్ మిల్క్''

''బాగా వేడిగాకావాలా? మామూల వేడి చాలా?''

''బాగా వేడి''

నా బుర్ర వేడెక్కుతోంది. అయినా ఈ బేరర్ అనబడే ద్వైతి నా అద్వైత సిద్ధికి ఇలా ఎ ుకు అడ్డం తగులుతున్నాడో అర్థంకాలేదు. వేడి ిడిపాలతో వాడు తిరిగి వచ్చేసరికి మసాలా దో పని పూర్తి అవుతుంది ప్రశాంతంగా అని ఆశప ్డాను. ఊహూ! నక్షత్రకుడిలా వాడు ఇప్పట్లో నన వది లేట్టు కనిపించలేదు. మళ్లీ మొదలుపెట్టాడు

''పాలల్లో పంచదార వెయ్యాలా? అక్కర్లే ా?''

''పంచదార వెయ్యి''

''గాజుగ్లాసుల ేసి తేవాలా? మామూలు కప్పు సరిపోతుం ?''

నాకు ఝండపె యింది.

''ఏదో ఒకటి ఏడువు'' అన్నాను చిరాగ్గా. నా చికాకుతో వాడికేం పని? నన్ను ఫుట్‌బాల్ ఆడటం లోనే వాడికి ఆన ంగా ఉన్నది కదా.



''ఇప్పుడే ప ్రామంటారా? కాస్సేపు ఆగమంటారా?''

''ఇప్పుడే. వె ్ళ త్వరగా''

బొంగరంలా గిర్రున తిరిగి సర్రుమని వెళ్లిపోయాడు టేబుల్ దగ్గర్నించి. పంచదార వేసిన స్పెషల్ ఆవుపాల పొగలు కక్కుతుండగా, తళతళ లాడే పాలగ్లాసు త ్చి నా ముందు పెట్టాడు.

ప్లేటు పక్కకి పెట్టి పాలగ్లాసు అందుకున్నాను. నేను త్రాగడం పూ ్తికాలేదు. బిల్లు తెచ్చి పెట్టాడు బేరర్. ఆ బిల్లు ి పళ్లెంలో తాను అందించిన సేవకి చెల్లుబడిగా బరువైన టిప్ కోసం పళ్లెంవైపు ఏకాగ్రతతో చూస్తూ నిలబడ్డాడు అక్కడే బేరర్. వాడు ద్వైతి. అద్వైతానికి ప్రబలమైన శత్రువు. వాడికి షాక్ ట్రీట్‌మెంట్ ఇవ్వాలనిపించింది నాకు. పాల గ్లాసు ఖాళీచేసి చివాలున తలెత్తి సూటిగా వాడి కళ్లల్లో కళ్ళు పెట్టి అడిగాను.

''బిల్లు చెల్లించాలా? అక్కర్లేదా?''

ఎదురుచూడని ప్రశ్న చెవిన పడగానే బేరర్‌కి బుర్ర గిర్రుమని తిరిగిపోయినట్టుంది. ఓ వేదాంతపు వెళ్లినవ్వు మొహమంతా పులుముకున్నాడు.

''ఇవ్వాలికదా సార్?'' అన్నాడు.

నాకు ఇప్పుడు అన్నీ ఒకటికి బదులు రెండుగా కనిపించడం మొదలైంది.

''నోట్లివ్వాలా? చిల్లరా?'' అన్నాను.

బేరర్ షాక్‌నించి మెల్లగా తేరుకుంటూ నా వంక దీనంగా చూశాడు.

నవ్వుకుంటూ బయటికి నడిచాను.

**-వి.రాఘవేంద్రరావు(సైదాబాద్)**